తేది.29.3.17

ద్రావిడ విశ్వవిద్యాలయం, ఎమెనే హౌస్ లో బుధవారం డా. ఆర్. యశోద ఆధ్వర్యంలో సామాజిక పరివర్తన మరియు సహిత మానవ అభివృద్ధి అనే అంశంపై రెండు రోజుల యు.జి.సి. జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యకులు ఆచార్య ఇ. సత్యనారాయణగారు విచ్చేసి ప్రసంగిస్తూ సమాజ అభివృద్ధికి విద్య అన్నది మూలాధారమని వ్యాఖ్యానించారు. అంకిత భావంతో, తగిన మంచి విద్యార్హతలు కలగిన ఉపాధ్యాయులు నేటి సమాజానికి ఎంత అవసరమో తన ప్రసంగంలో తెలియజేశారు. విభిన్న సామర్థ్యాలు గల విద్యార్థులకు సమర్థవంతమైన, సమానత్వం కలిగిన విద్య అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ద్రావిడ విశ్వవిద్యాలయ ప్రథమ మహిళ ఆచార్య పి.బి. దేవకిగారు మాట్లాడుతూ బావోద్వేగ సూచి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రజ్ఞా సూచిక అంటే భావోద్వేగ సూచి ఎక్కువగా కలిగిన వారు సమర్థవంతంగా పనిచేస్తారని వారే సమాజానికి, సంస్థకు, దేశానికి అభివృద్ధిలో తోడ్పడతారని తెలియజేశారు. అంతేగాక వత్తిడికిగల కారణాలను, కారకాలను తెలియజేస్తూ వాటిని అధిగమించడానికి తగిన పరిష్కార మార్గాలను వివరించారు. కీలకోపన్యాసం చేసిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యా విభాగపు ఆచార్యులు ఆచార్య ఎస్. పద్మనాభన్ గారు మాట్లాడుతూ విద్యాబావనను వివరిస్తూ దాని ఆవశ్యకతను పునరుద్ఘాటిస్తూ సమాజాభివృద్ధికి, సమాజ ప్రగతికి, సమాజ పరివర్తనకు విద్య ఎంత కీలకమో వివరించారు. సమాజ విద్యావకాశాలు అందరికీ అందుబాటులోకి రావాలని తన కీలకోపన్యాసంలో పేర్కొన్నారు. పీఠాధ్యకులు ఆచార్య డి. శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ సమాజ పరివర్తన సహిత మానవ అభివృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో తెలియజేస్తూ దానిని విద్య ద్వారా ఏవిధంగా సాధించాలో తన అధ్యక్ష్యోపన్యాసంలో నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమానికి విద్యా విభాగంలోని ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.









